క్లుప్తంగా

ఈశ్వరకృప వృద్ధాశ్రమానికి సహకారం అందిస్తాం



వస్త్రాలు అందజేస్తున్న రాంచందర్

ఫెర్టిలైజర్‌సిటీ: రామగుండం కార్పొరేషన్ 14వ డివిజన్ వీర్లపల్లి గ్రామంలోని ఈశ్వరకృప వృద్ధాశ్రమాన్ని ఆదివారం జాతీయ షెడ్యూల్ కులాల కమిషన్ సభ్యుడు వడ్డేపల్లి రాంచందర్ సందర్శించారు. సేవా సంకల్పంతో నిర్వహిస్తున్న ఈశ్వరకృప వృద్ధాశ్రమ నిర్వాహకులను ఆయన అభినందించారు. ఆశ్రమానికి తమ వంతుగా తమవంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఆశ్రమంలోని వృద్ధులకు వస్త్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకులు పీటీ స్వామి, సత్తయ్య, సత్యనారాయణ, సుందరయ్య పాల్గొన్నారు.

యాదవుల సంక్షేమానికి కాంగ్రెస్ కృషి



పనులు ప్రారంభిస్తున్న సారయ్యగౌడ్

కాల్వశ్రీరాంపూర్: యాదవుల సంక్షేమానికి కాంగ్రెస్ కట్టుబడి ఉందని మాజీ ఎంపీపీ సారయ్యగౌడ్ అన్నారు. మండలంలోని ఇప్పలపల్లి గ్రామంలో యాదవ కమ్యూనిటీ హాలుకు ఆదివారం భూమిపూజ చేశారు. పార్టీ మండల అధ్యక్షుడు గజనవేణ సదయ్య, ఏఎంసీ చైర్మన్ తిరుపతిరెడ్డి, మాజీ సర్పంచ్ మాదాసి సతీశ్, మాజీ ఎంపీటీసీ బంగారు లావణ్య రమేశ్, మాజీ జెడ్పీటీసీ లంక సదయ్య, మాజీ వార్డు సభ్యులు వడ్లూరి సాగర్, పార్టీ మండల యూత్ అధ్యక్షుడు సొన్నాయి టింకం శివరామకృష్ణ, ప్రేమ్‌సాగర్, ఏఎంసీ మాజీ చైర్మన్ రాంచందర్‌రెడ్డి, నవీన్, నరేశ్, గ్రామ యాదవ సంఘం నాయకులు పాల్గొన్నారు.

దారిమైసమ్మకు పూజలు



పూజలు చేస్తున్న ట్రాక్టర్స్ ఓనర్లు

ఎలిగేడు: మండలంలోని ర్యాకల్‌దేవ్‌పల్లిలో ట్రాక్టర్స్ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దారి మైసమ్మకు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా దారి మైసమ్మకు పసుపు, కుంకుమలతో పాటు కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక పూజలు చేశారు. సురేందర్‌రెడ్డి, బుర్ర మల్లేశం, నారాయణ, శ్రీనివాస్, అశోక్, సంపత్, కేకే రెడ్డి, రమేశ్, రాజేందర్, భూమయ్య, హరీశ్, కిరణ్ పాల్గొన్నారు.

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి



మాట్లాడుతున్న ఎస్సై స్వామి

పాలకుర్తి: డ్రగ్స్, గంజాయి వంటి వాటికి అలవాటు పడి విలువైన జీవితాన్ని నాశనం చేసుకోవద్దని, యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని బసంత్‌నగర్ ఎస్సై స్వామి కోరారు. మండల పరిధిలోని రామారావుపల్లి గ్రామంలో డ్రగ్స్, గంజాయి నియంత్రణపై బసంత్‌నగర్ పోలీసుల ఆధ్వర్యంలో ఆదివారం అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఎస్సై స్వామి ముఖ్య అతిథిగా పాల్గొని స్థానికులను ఉద్దేశించి మాట్లాడారు. హెడ్ కానిస్టేబుల్ నరేందర్, కానిస్టేబుల్ సురేశ్‌తో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

రేణుకా ఎల్లమ్మతల్లికి ప్రత్యేక పూజలు

ఎలిగేడు: మండల కేంద్రంలోని రేణుకా ఎల్లమ్మతల్లి ఆలయంలో ఆదివారం ప్రత్యేక పూజలు చేశారు. మాజీ వైస్ ఎంపీపీ, హైకోర్టు న్యాయవాది బుర్ర వీరస్వామిగౌడ్ కుటుంబ సభ్యులతో కలిసి ఎల్లమ్మతల్లిని దర్శనం చేసుకున్నారు.

నేడు ఇందిరమ్మ ఇళ్ల పనులు ప్రారంభం

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లి మండలంలోని పెద్దకల్వల, పెద్దబొంకూర్ గ్రామాల్లో ఇందిరమ్మ పథకం కింద మంజూరైన ఇళ్ల పనులను ఎమ్మెల్యే విజయరమణారావు సోమవారం ప్రారంభిస్తారని ఎంపీడీవో శ్రీనివాస్ తెలిపారు. ఆయా గ్రామాల్లో సీసీరోడ్ల నిర్మాణ పనులు ప్రారంభిస్తారని ఆయన పేర్కొన్నారు.

ప్రమాదాల నియంత్రణకు

- 20రోజుల నుంచి రైలు పట్టాలకు మరమ్మతు



కొలనూర్‌లో మరమ్మతు పనులు చేస్తున్న సిబ్బంది

ఓదెల: కాజీపేట్ నుంచి బల్లార్షా సెక్షన్ల మధ్యలో ప్రమాదాల నియంత్రణకు సిబ్బంది పట్టాలకు మరమ్మతు చేస్తున్నారు. 20రోజుల నుంచి సికింద్రాబాద్, కాజీపేట్ నుంచి బల్లార్షా, సిర్పూర్‌కాగజ్‌నగర్ రైల్వేస్టేషన్ల మధ్యలో నడిచే పలు రైళ్లను రద్దుచేశారు. దీంతో కాజీపేట్ నుంచి బెల్లంపల్లి వరకు పట్టాల మరమ్మతు పనులు వేగవంతం చేశారు. పట్టాల మరమ్మతుతో పాటు ఇంటర్ లాకింగ్ సిస్టం, గులాయ్ ప్రదేశాల్లో రైల్వేశాఖ ప్రత్యేకంగా మరమ్మతు పనులకు శ్రీకారం చుట్టింది. మూడోలైను పనులు వేగవంతం కావటంతో రైళ్లరద్దీ పెరిగింది. దీంతో ప్రమాదాలు జరగకుండా ప్రత్యేక దృష్టిసారించింది. పెద్దపల్లి, కొత్తపల్లి, జమ్మికుంట, రామగుండం, బెల్లంపల్లి మధ్యలో రైళ్ల వేగానికి పట్టాలు లూజ్ కావడంతో కొన్ని ప్రదేశాల్లో కొత్తగా వేస్తున్నారు. పట్టాల మార్పిడితో పాటు మరమ్మతు పనులను పెద్దపల్లి రైల్వే శాఖ అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. అదేవిధంగా కాజీపేట్ నుంచి బల్లార్షా సెక్షన్ల మధ్యలోని లెవల్ క్రాసింగు గేట్లను రాత్రి పూట ప్రయాణికులు గుర్తుపట్టడానికి రంగులు వేస్తున్నట్లు అధికారులు తెలిపారు.

స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తాచాటాలి



మాట్లాడుతున్న కోరుకంటి చందర్

ఫెర్టిలైజర్‌సిటీ: స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తా చాటాలని, గెలుపే లక్ష్యంగా పనిచేయాలని రామగుండం మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ పిలుపునిచ్చారు. పాలకుర్తి మండలం ఎల్కలపల్లి గ్రామంలో ఆదివారం ఏర్పాటు చేసిన పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా ప్రతీ కార్యకర్త కృషి చేయాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీల పేరుతో ప్రజలను మోసం చేసిందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం 18నెలల కాలంలో రైతులు అరిగోస పడుతున్నారన్నారు. కార్యక్రమంలో కౌశిక హరి, ఇంజపూరి నవీన్, రాగం శ్రీనివాస్, పల్లె శ్రీనివాస్, పశువుల భాస్కర్, బండారి ప్రసాద్, శ్రీనివాస్, నర్సింగ్, మేకల శ్రీనివాస్, బండారి భూమయ్య, నారాయణదాసు, మారుతి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

యైటింక్లయిన్ కాలనీ: ఆపరేషన్ కగార్‌ను వెంటనే ఆపాలని సీపీఐ (ఎంఎల్)న్యూ డెమోక్రసీ మంథని డివిజన్ కార్యదర్శి బి.అశోక్ డిమాండ్ చేశారు. 25న వరంగల్ జిల్లా కేంద్రంలో చేపట్టనున్న సదస్సుకు సంబంధించిన పోస్టర్‌ను ఆదివారం ఆయన యైటింక్లయిన్‌కాలనీలో నాయకులతో కలిసి ఆవిష్కరించారు. సదస్సులో అన్నివర్గాల ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. రాజేశ్వరి, మధునమ్మ, లింగయ్య, రాయమల్లు, లక్ష్మణ్, రజిత, రాణి, లక్ష్మి పాల్గొన్నారు.



యైటింక్లయిన్‌కాలనీ: ఉపాధ్యాయులతో పూర్వ విద్యార్థులు



పెద్దపల్లిరూరల్: పెద్దపల్లిలో సమావేశమైన పూర్వ విద్యార్థులు

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

యైటింక్లయిన్‌కాలనీ: ఆర్జీ–2 ఏరియా యైటింక్లయిన్‌కాలనీ సెక్టార్–3 సింగరేణి పాఠశాలలో 10వ తరగతి చదివిన 1990–91 బ్యాచ్ విద్యార్థులు 34ఏళ్ల తర్వాత ఒకేచోట కలుసుకొన్నారు. వివిధ ప్రాంతాలలో, దేశ, విదేశాలలో స్థిరపడివారు అమెరికా, అబుదాబి నుంచి కూడా వచ్చి ఆదివారం పాఠశాలలో కలుసుకున్నారు. స్థానిక ఎన్‌సీఓ క్లబ్‌లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా తమకు పాఠాలు బోధించిన గురువులను సత్కరించారు. ఉపాధ్యాయులు గోపాల్‌రెడ్డి, మంజరి, విద్యార్థులు రఘువీరారెడ్డి, హేమంత్, రమణరెడ్డి, రాజేందర్, సతీశ్, అన్నపూర్ణ, ఫణీంద్ర, రాజశ్రీ, సుప్రియ, హేమలత పాల్గొన్నారు.

39ఏళ్ల తర్వాత ఒకే వేదికపై

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల (1986), ఇంటర్ (1988) బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆదివారం 39ఏళ్ల కాలం తర్వాత ఒకే చోట సమావేశమై ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకున్నారు. తమకు పాఠాలు బోధించిన గురువులు ప్రభాకర్, హన్మాండ్లు, పీఈటీ రాజేశంను సత్కరించారు. ఆరెపల్లి వెంకట్రాజం, వేల్పుల సత్యం, ఎలువాక లక్ష్మణ్, వేణు, ఆవునూరి శ్రీనివాస్, రవీందర్, కృష్ణారావు, రాజుతో పాటు తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

- **ఏడెకరాల వరకు రైతుభరోసా నిధుల విడుదల**

జ్యోతినగర్: రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రైతు భరోసాను విడుదల చేసిందని రామగుండం మండల వ్యవసాయాధికారి కె.ప్రకాశ్ ఒక ప్రకటనలో తెలిపారు. రామగుండం మండలంలోని ఏడెకరాల వ్యవసాయ భూమి ఉన్న రైతులకు శనివారం రైతుల ఖాతాలో డబ్బులు జమ అయినట్లు పేర్కొన్నారు. మండల పరిధిలోని 1792 మంది రైతులకు రూ.1.35కోట్లు రైతుల బ్యాంకు ఖాతాలో జమ అయ్యాయన్నారు.

- **కార్పొరేషన్ టౌన్ ప్లానింగ్ అధికారిపై విచారణ చేపట్టాలి**

పెద్దపల్లిరూరల్: రామగుండం కార్పొరేషన్‌లో పలు విషయాలపై టౌన్‌ప్లానింగ్ అధికారి వ్యవహరిస్తున్న తీరుపై విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని న్యాయవాది సింగం జనార్దన్ కలెక్టర్ కార్యాలయంలో శనివారం వినతిపత్రం అందించినట్లు తెలిపారు. ఎన్టీపీసీ కృష్ణానగర్‌లో నిర్మించిన ఫంక్షన్ హాలు, పార్కింగ్ స్థలంలో కాంపౌండ్ వాల్ నిర్మించిన విషయంపై ఫిర్యాదు చేసినా చర్యలు చేపట్టడం లేదని ఆరోపించారు.

- **ఆయన నేత్రాలు సజీవం**

యైటింక్లయిన్‌కాలనీ: రామగుండం కార్పొరేషన్ యైటింక్లయిన్‌కాలనీకి చెందిన బంక సర్వేశం అనే సింగరేణి రిటైర్డ్ కార్మికుడు అనారోగ్యంతో శుక్రవారం రాత్రి మృతి చెందాడు. అతని నేత్రాలు దానం చేయడానికి కుటుంబ సభ్యులు ముందుకు వచ్చారు. సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నేత్రాలను సేకరించి హైదరాబాద్‌లోని ఎల్వీప్రసాద్ ఐబ్యాంక్‌కు తరలించారు.

- **వాహనాల తనిఖీ**

ఓదెల: మండలంలోని ఇందుర్తి, కనగర్తి, పొత్కపల్లి గ్రామాల్లో ఎస్సై దికొండ రమేశ్ ఆధ్వర్యంలో వాహనాలను ఆదివారం తనిఖీ చేశారు. ఆయా గ్రామాల మీదుగా కాల్వశ్రీరాంపూర్, జమ్మికుంటకు వెళ్లే వాహనాలను తనిఖీ చేసి, అనుమతి లేని వాహనాలకు జరిమానా విధించారు.

- **వైద్య శిబిరానికి విశేష స్పందన**

రామగుండం: పట్టణంలోని హౌసింగ్‌బోర్డు కాలనీలో ఆదివారం నిర్వహించిన వైద్య శిబిరానికి విశేష స్పందన వచ్చింది. వివిధ కాలనీల నుంచి వచ్చిన రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ వైద్య శిబిరంలో సుమారు 300 మందికి వైద్య పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. ఇందులో జనరల్ ఫిజీషియన్ ఎండీ.డాక్టర్ రాజేంద్రప్రసాద్, నేత్ర వైద్య నిపుణురాలు డాక్టర్ భవ్య ఉన్నారు. ఈ శిబిరానికి కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ఈదునూరి హరిప్రసాద్ అధ్యక్షత వహించగా పట్టణ బీసీ సెల్ అధ్యక్షుడు సాదు రమేశ్, అంతర్గాం మండల అధ్యక్షుడు సింగం కిరణ్‌కుమార్‌గౌడ్, పల్లికొండ రాజేశ్, కల్వల మల్లేశ్, ఆరుముళ్ల నాగరాజు తదితరులు ఉన్నారు.

ఆపరేషన్ కగార్ నిలిపివేయాలి



పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

రామగుండం: కేంద్ర ప్రభుత్వం సత్వరమే ఆపరేషన్ కగార్‌ను నిలిపివేసి మావోయిస్టులతో శాంతిచర్చలు జరపాలని డిమాండ్ చేస్తూ 25న వరంగల్‌లో రాష్ట్ర సదస్సు నిర్వహిస్తున్నామని, సదస్సుకు రాష్ట్ర వ్యాప్తంగా సానుభూతిపరులు హాజరై విజయవంతం చేయాలని కోరారు. అంతర్గాం మండల పరిధిలోని పెద్దంపేటలో అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర నాయకుడు మేర్గు చంద్రయ్యగౌడ్, సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి కొల్లూరి మల్లేశ్ ఆధ్వర్యంలో ఆదివారం పోస్టర్ ఆవిష్కరించారు. రాజేశం, సాంబయ్య, రాజకొముురయ్య, శంకర్, బాబు, గంగమల్లయ్య ఉన్నారు.

సెల్‌ఫోన్ అప్పగింత

ఓదెల: మండలంలోని పొత్కపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో పోగొట్టుకున్న స్వామి తాను పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌ను ఎస్సై దికొండ రమేశ్ ఆదివారం అప్పగించారు. స్వామి తన సెల్‌ఫోన్ పోగొట్టుకోగా పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఐఎంఈఐ నంబర్ ద్వారా మొబైల్‌ను ఎస్సై కనుగొన్నారు. రూ.18వేల విలువగల సెల్‌ఫోన్‌ను అప్పగించడంతో స్వామి ఎస్సైకి కృతజ్ఞతలు తెలిపారు.

ఎస్సైకి సన్మానం

ఎలిగేడు: ఎలిగేడు పోలీసుస్టేషన్‌లో ఇటీవల ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన తనుగుల సత్యనారాయణను మాజీ వైస్ ఎంపీపీ బుర్ర వీరస్వామిగౌడ్ ఆదివారం సన్మానించారు. అడ్డగుంట శ్రీనివాస్‌గౌడ్, అడ్డగుంట తిరుపతిగౌడ్, తాటిపల్లి సతీశ్‌బాబు, మల్లేశం, వీరేశం పాల్గొన్నారు.



కొరవడిన పారిశుధ్యం.. కాలనీలో దుర్గంధం

రామగుండం: బీ–థర్మల్ కేంద్రం ఉద్యోగులు నివాసముండే బీ–కాలనీలో విద్యుత్ కేంద్రం మూతపడడంతో పారిశుధ్య నిర్వహణ చర్యలు కొంతకాలంగా నిలిచిపోయాయి. దీంతో కుండీల్లో చెత్త నిండిపోయి దుర్గంధం వెదజల్లుతోంది. కాలనీలో క్వార్టర్లు సైతం శిథిలావస్థకు చేరాయి. విద్యుత్ కేంద్రం మూతపడడం, బ్యాచ్‌లుగా ఉద్యోగులను ఇతర కేంద్రాలకు బదిలీపై పంపించడంతో కాలనీలు కల తప్పాయి. కాగా పారిశుధ్య నిర్వహణ విషయమై బీ–థర్మల్ సూపరింటెండెంట్ ఇంజనీర్ దాసరి శంకరయ్యను వివరణ కోరగా హౌస్ కీపింగ్ నిర్వహణ నిమిత్తం శుక్రవారం ఉదయమే రూ.1.60కోట్లు నిధులు మంజూరయ్యాయని తెలిపారు. ఉద్యోగులు నివాసముండే క్వార్టర్ల ప్రదేశంలో పారిశుధ్య నిర్వహణ చర్యలు ప్రారంభిస్తామని పేర్కొన్నారు.

ఘనంగా పెద్దమ్మతల్లి పట్నాలు



మొక్కులు చెల్లిస్తున్న భక్తులు

జూలపల్లి: మండలంలోని తేలుకుంటలో పెద్దమ్మతల్లి పట్నాలు ఘనంగా నిర్వహించారు. పంబాల పూజారులు పెద్దమ్మతల్లికి పట్నాలు వేసి, జీవిత చరిత్రను వినిపించారు. అనంతరం భక్తులు మొక్కులు చెల్లించారు. మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రఘువీర్‌సింగ్, జూలపల్లి సింగిల్‌విండో మాజీ చైర్మన్ నల్ల మనోహర్‌రెడ్డి పాల్గొన్నారు.

అబ్బాపూర్‌లో పోచమ్మతల్లికి బోనాలు..

మండలంలోని అబ్బాపూర్‌లో పోచమ్మతల్లి బోనాలు ఘనంగా నిర్వహించారు. మహిళలు బోనాలతో ఊరేగింపుగా ఆలయానికి వెళ్లి మొక్కులు చెల్లించారు.



జ్యోతినగర్: మేడిపల్లి ప్రధాన రోడ్డుపై వెళ్లాలంటే ముక్కు మూసుకోవాల్సిందేనని ప్రజలు వాపోతున్నారు. రామగుండం కార్పొరేషన్ ఎన్టీపీసీ మేడిపల్లి సెంటర్ నుంచి మేడిపల్లికి వెళ్లే ప్రధాన దారిలో ఉన్న డ్రైనేజీ లీకై మురుగునీరు రోడ్డుపై పారుతోంది. రోడ్డుపై వాహనాలు వెళ్లడంతో పక్కన వెళ్లే పాదచారులపై మురుగునీరు పడుతోంది. సంబంధిత అధికారులు పరిశీలించి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటినుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 97053 46608, 98499 71500

ఆర్జీ–1లో ముగిసిన క్రికెట్ టోర్నమెంట్



విజేత జట్టుతో జీఎం లలిత్‌కుమార్, ఏఐటీయూసీ నాయకులు మడ్డి ఎల్లాగౌడ్

గోదావరిఖని: సింగరేణి సంస్థ రామగుండం డివిజన్–1లో సింగరేణి కార్మికులకు నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ ఆదివారం ముగిసింది. స్థానిక జవహర్‌లాల్‌నెహ్రూ స్టేడియంలో క్రికెట్ పోటీల ముగింపు కార్యక్రమం నిర్వహించారు. ఏప్రిల్ 13 నుంచి జూన్ 22వరకు సీజన్ వన్ పేరుతో పోటీలు నిర్వహించారు. 9 జట్లు పాల్గొనగా 22 లీగ్ మ్యాచ్‌లు జరిగాయి. ఫైనల్‌లో జీడీకే–2 గని ఏ టీమ్, జీడీకే–11 బీ టీమ్ తలపడగా జీడీకే–2 గని ఏ టీమ్ విజేతగా నిలిచింది. వీరికి ఆర్జీ–1 జీఎం లలిత్‌కుమార్ బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు మడ్డి ఎల్లాగౌడ్, ఆరెల్లి పోషం, మానాల శ్రీనివాస్, వినయ్, సంతోష్, భరత్, జానకినడి, హరికిషన్ పాల్గొన్నారు.

కార్మికుల సంక్షేమమే ధ్యేయం



మాట్లాడుతున్న కౌశిక హరి

పాలకుర్తి: బసంత్‌నగర్ అల్ట్రాటెక్ సిమెంట్ కంపెనీలోని కార్మికుల సంక్షేమమే ధ్యేయంగా కాంట్రాక్ట్ కార్మికసంఘం పనిచేస్తుందని కార్మికసంఘం అధ్యక్షుడు కౌశికహరి అన్నారు. కార్మికసంఘం ఎన్నికల్లో విజయం సాధించి ఏడాది పూర్తయిన సందర్భంగా యూనియన్ కార్యవర్గంతో పాటు బీఆర్ఎస్ మండల నాయకుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం ఆదివారం బుగ్గ రామలింగేశ్వరస్వామి ఆలయంలో నిర్వహించారు. బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్‌తో కలిసి కౌశికహరి పాల్గొని మాట్లాడారు. గడిచిన ఏడాదికాలంలో కంపెనీలో కార్మికులకు ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీల అమలుకు కృషి చేశామని, దీనిలో భాగంగానే వారసత్వ ఉద్యోగాలు సాధించినట్లు పేర్కొన్నారు. దాదాపు 50మందికి పైగా కార్మికుల కుటుంబ సభ్యులకు ఉద్యోగాలు కల్పించినట్లు గుర్తుచేశారు. సమావేశంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి మాదాసు శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు బత్తిని సతీశ్, పెరుమాండ్ల రమేశ్, కండె స్వామి, శ్రీనివాస్‌యాదవ్, నరేశ్, ముల్కల కొమురయ్య, బండి శ్రీనివాస్, సందవేన రాజయ్య, బీఆర్ఎస్ ముఖ్య నాయకులు, కార్మికులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

డ్రైనేజీ పనులు వేగవంతంగా పూర్తి చేయాలి



పనులు పరిశీలిస్తున్న ఏఈ సతీశ్

సుల్తానాబాద్: వర్షాకాలం ప్రారంభం నేపథ్యంలో డ్రైనేజీ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌ను పట్టణ ఏఈ సతీశ్ సూచించారు. డ్రైనేజీలో పైపులు వేసి పూడ్చి చేయకుండా ఉండడాన్ని ఆదివారం అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. వెంటనే స్పందించిన అధికారులు పనులు వేగవంతం చేయడంతో పాటు నీటి నిల్వ లేకుండా, ప్రమాదాలు జరగకుండా చొరవ తీసుకొని పనులు చేయాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. కాంగ్రెస్ నాయకులు గాజుల రాజమల్లు తదితరులు ఉన్నారు.

రెడ్డి సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షుడిగా రంగారెడ్డి



ఎన్నికైన నూతన కార్యవర్గంతో అధ్యక్షుడు రంగారెడ్డి

సుల్తానాబాద్: సుల్తానాబాద్ రెడ్డి సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షుడిగా కోట రంగారెడ్డిని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎన్నుకున్నట్లు వారు ప్రకటించారు. ఉపాధ్యక్షుడిగా పులుగు సమ్మిరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా పి.సమ్మిరెడ్డి, కార్యదర్శిగా మధుసూదన్‌రెడ్డి, కోశాధికారిగా కాసం రాజురెడ్డి, పట్టణ కార్యవర్గ సభ్యులుగా మల్లారెడ్డి, రఘుపతిరెడ్డి, హనుమంతరెడ్డి, మహేందర్‌రెడ్డి ఎన్నికయ్యారు.

'మొక్క'వోని దీక్ష



మంథనిరూరల్: ప్రకృతి ఒడిలో దాగిన అందాలు అప్పుడప్పుడు కనువిందు చేస్తుంటాయి. ఈ కోవలోనే ఓ తాటి మొక్క ప్రకృతి ప్రకోపానికి గురై కాలిపోయినా.. మొక్కవోని దీక్షతో కొత్త అందాన్ని దాల్చుకుంది. మంథని మండలం సూరయ్యపల్లి నుంచి రచ్చపల్లి గ్రామానికి వెళ్లే రహదారిలో మొలిచిన మరో తాటి మొక్క నెమలి పింఛంలా, విసన కర్రలా చూపరులను ఆకట్టుకుంటోంది.

నేత్రదాత కుటుంబానికి అభినందన పత్రం



యైటింక్లయిన్ కాలనీ: రామగుండం కార్పొరేషన్ యైటింక్లయిన్‌కాలనీకి చెందిన గోషిక రోహిత్ ఇటీవల మృతి చెందాడు. కాగా కుటుంబ సభ్యులు అతని నేత్రాలను దానం చేశారు. సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన రోహిత్ సంస్మరణ సభలో నేత్రదాత కుటుంబ సభ్యులకు అభినందన పత్రం అందజేశారు. ఫౌండేషన్ సభ్యులు రమేశ్, రామకృష్ణారెడ్డి, రాములు పాల్గొన్నారు.